ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 30.05.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. చివరి, ఏడవ దశ లోక్ సభ ఎన్నికల ప్రచారం ఈరోజుతో ముగుస్తుండడంతో అన్ని రాజకీయ పార్టీల నేతలు ప్రచారం ఉధృతంగా చేస్తున్నారు.
2. తెలంగాణ నూతన రాష్ట్ర చిహ్నంలో ఆదివాసీ సంస్కృతి మేడారం సమ్మక్క సారలమ్మ , నాగోబా దేవతలకు చోటు లభించింది.
3. కామన్ సర్వీసెస్ సెంటర్స్ ద్వారా ఇ-మైగ్రేషన్ సేవలు అందించడానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, భాగస్వామ్య పక్షాలతో ఒక ఒప్పందంపై సంతకం చేసింది.
4. దేశ వాయువ్య ప్రాంతంలో వేడిగాలుల తీవ్రత నేటి నుంచీ తగ్గుముఖం పట్టవచ్చని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

------

**REV: UP CAMPAIGN LAST DAY (WITH V/C)**

చివరి, ఏడవ దశ లోక్ సభ ఎన్నికల ప్రచారం ఈరోజుతో ముగుస్తుండడంతో అన్ని రాజకీయ పార్టీల నేతలు ప్రచారం ఉధృతంగా చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్లో లోక్ సభ ఎన్నికల ఏడవ, చివరి దశ ప్రచారం ఈరోజుతో ముగుస్తుంది. అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. సీనియర్ బిజెపి నేత కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు కుషినగర్, రోబర్ట్స్ గంజ్, చందౌలి నియోజక వర్గాలలో ప్రచారం చేస్తారని ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు. బిజెపి నేత, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కూడా కుషినగర్, సోన్ భద్ర నియోజకవర్గాలలో రోడ్ షోలు నిర్వహిస్తుండగా, సమాజ్ వాది పార్టీ అధినేత

అఖిలేష్ యాదవ్ - మహారాజ్ గంజ్, ఘోసి నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఈ దశలో ఉత్తరప్రదేశ్ లో 13 నియోజకవర్గాలలో పోలింగ్ జరుగుతుంది.

**NSD**

## TELANGANA-EMBLEM

తెలంగాణ నూతన రాష్ట్ర చిహ్నంలో ఆదివాసీ సంస్కృతి మేడారం సమ్మక్క సారలమ్మ, నాగోబా దేవతలకు చోటు లభించింది. కాకతీయుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ ఆదివాసీ పోరాట యోధులు సమ్మక్క, సారలమ్మ ల సాహసాలను ప్రతిబింబించేలా ఈ చిహ్నంలో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. ములుగు జిల్లాలో జరిగే సమ్మక్క, సారలమ్మ జాతర ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతరగా గుర్తింపు పొందింది. అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లాలో జరిగే నాగోబా జాతర కూడా ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. నాగోబా జాతరకు గోండులతో పాటు ఒడిశా, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. నాగోబా దేవాలయానికి కూడా రాష్ట్ర చిహ్నంలో చోటు లభించింది.

**NSD**

## BIHAR CAMPAIGNING

7వ దశ ఎన్నికల్లో భాగంగా బీహార్ లో 8 పార్లమెంటు స్థానాలకు ఎన్నిక జరుగుతుంది. పాట్నా సాహెబ్ అర్రా, పాటలీపుత్ర, నలంద, ససారాం, కరాకత్, బక్సర్ లోక్ సభ స్థానాలకు ప్రచార గడువు ఈ సాయంత్రంతో ముగుస్తుంది. జూన్ 1వ తేదీన పోలింగ్ జరుగుతుంది. ఎన్ డి ఏ కూటమి పార్టీలు తమ అభ్యర్థులకు మద్దతుగా ఉధృత ప్రచారాలు చేస్తున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి ఈరోజు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఉప ముఖ్యమంత్రి విజయకుమార్ సిన్హా నలంద, జహ్నాబాద్, పాటలీపుత్ర నియోజకవర్గాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎల్జీపీ రామ్ విలాస్ వర్గం అధినేత చిరాగ్ పాశ్వాన్ కూడా ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆర్జేడీ అధినేత లల్లూ ప్రసాద్

యాదవ్ పాటలీపుత్ర నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్ షోలో పాల్గొంటున్నారు. ఆర్జేడీ అధినేత తేజస్వీ ప్రసాద్ యాదవ్ 8 పార్లమెంట్ నియోజవర్గాల్లో సుడిగాలి పర్యటన చేస్తున్నారు.

- ఎస్ ఎస్ డి

## VP-UTTARAKHAND

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఒకరోజు పర్యటన నిమిత్తమై ఉత్తరాఖండ్ వెళ్తున్నారు. నైనిటాల్ జిల్లాలోని కంచిధామ్ వద్ద గల నీమ్ కరోలి మందిరాన్ని ఉపరాష్ట్రపతి సందర్శిస్తారు. ఉద్ధంసింగ్ నగర్ లోని పంత్ నాగర్ లో గల గోవింద్ వల్లబ్ పంత్ వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు. అక్కడ ఉన్న మ్యూజియాన్ని కూడా తిలకిస్తారు. ఉపరాష్ట్రపతి పర్యటన దృష్ట్యా గట్టి భద్రత ఏర్పాట్లు చేశామని ఉత్తరాఖండ్ ప్రధాన కార్యదర్శి రాధా రాటూరి తెలిపారు.

- ఎస్ ఎస్ డి

## HINDI JOURNALISM DAY

ఈరోజు హిందీ పత్రికా దినోత్సవం జరుపుకుంటున్నారు. 1826 మే 30వ తేదీన పండిత్ జుగల్ కిషోర్ శుక్లా తొలి హిందీ దినపత్రిక " ఉదంత్ మార్తాండ్" ను ప్రచురించారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా ఇదే రోజున హిందీ పత్రికా దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారత జర్నలిజం చరిత్రలోనే "ఉదంత్ మార్తాండ్" ప్రచురణ అనేది ఒక మైలురాయిగా నిలిచిపోయింది. భారతదేశంలో జర్నలిజం యొక్క పరంపర ఈ పత్రికతోనే మొదలైంది. దీంతో సమాజం , సంస్కృతి, దేశం మీద ఈ పత్రిక ఎంతో ప్రభావం చూపింది. ఆ తర్వాతే వివిధ ప్రచురణలు భారత్ లో మొదలయ్యాయి. పౌరులకు అవసరమైన సమాచారం అందించడంలో హిందీ పత్రికలు ఎంతగానో దోహదపడ్డాయి.

- ఎస్ ఎస్ డి

## MOU EMIGRATE

దేశంలో కామన్ సర్వీసెస్ సెంటర్ల ద్వారా ఇ-మైగ్రేట్ సేవలను అందించడానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఎలక్ట్రానిక్స్ - ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, కామన్ సర్వీసెస్ సెంటర్స్ ఇ-గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ ల మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. E-Migrate ప్రాజెక్ట్ లో ప్రధానంగా ఇమిగ్రేషన్ చెక్ అవసరమైన దేశాలకు వెళ్లే కార్మికులకు సహాయం చేయడమే ఈ అవగాహన ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఇమిగ్రేషన్ ప్రక్రియను ఆన్‌లైన్‌లో సులభంగా నిర్వహించడానికి , వలస కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి, చట్టబద్ధమైన వలసలను ప్రోత్సహించడానికి, యజమానులు రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెంట్లు, బీమా కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఈ ప్రాజెక్ట్ ఏర్పాటయిందని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తెలిపింది.

- **NSD**

## PREZ GOA STATEHOOD DAY

గోవా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతిశీల విలువలు, ఆతిథ్య సంస్కృతితో గోవా ప్రజలకు మంచి గుర్తింపు ఉందని రాష్ట్రపతి సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ప్రకృతి అందాలకు నెలవైన గోవా రాష్ట్రం భవిష్యత్తులో కూడా వృద్ధిని కొనసాగిస్తూ అభివృద్ధి పథంలో పయనించాలని కోరుకుంటున్నట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు.

- **NSD**

## REV. HAJ-MISSION

భారత్ నుంచి వచ్చే హజ్ యాత్రికుల కొరకు జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ ఆవాస సౌకర్యాలు కల్పిస్తుంది. ఇందులో భాగంగా ఒక లక్షా 40 వేల మంది భారత యాత్రికులకు 400 భవనాలను అద్దెకు తీసుకుంది. సౌదీ మినిస్ట్రీ ఆఫ్ హజ్ వ్యవహారాలను చూసే

మంత్రిత్వశాఖతో మన దేశ హజ్ కమిటీ సమావేశమై ఏర్పాట్ల గురించి చర్చించింది. మహిళలకు ప్రత్యేకమైన ఆవాస భవనాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం ఎలాంటి మెహ్రాం చెల్లించనవసరం లేదు. యాత్రికుల సౌకర్యార్థం హజ్ మిషన్ సిబ్బంది 24 గంటలూ పని చేస్తున్నారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

- ఎన్ ఎస్ డి

**IMD – HEATWAVE**

దేశ వాయువ్య ప్రాంతంలో వేడిగాలుల తీవ్రత నేటి నుంచీ తగ్గుముఖం పట్టవచ్చని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ప్రాంతంలో అక్కడక్కడా ఉరుములతో కూడిన జల్లులు జూన్ 2 వరకు కురిసే అవకాశం ఉందని ఐఎండీ డైరక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. పశ్చిమ పవనాల వల్ల ఈ మార్పులు చోటు చేసుకోబోతున్నట్లు తెలిపారు.

**NSD**

**BADMINTON**

భారత ప్రఖ్యాత షట్లర్ పి సింధు సింగపూర్ ఓపెన్ .వి.BWF సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో మొదటి రౌండ్ లో విజయం సాధించారు. ప్రపంచ21 ర్యాంకు క్రీడాకారిణి లైన్ క్జెర్స్‌ఫెల్డ్‌ను 21-12, 22-20తో వరుస గేమ్‌లలో ఓడించి రెండో రౌండ్‌కు చేరుకుందిఅయితే . పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్‌కి ,డాంబి శ్రీకాంత్ తొలి రౌండ్‌లోనే పరాజయం పాలయ్యారు.

**NSD**

**NHAI INVESTMENTS**

భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ (NHAI) దేశంలోని మౌలిక సదుపాయాలను ద్రవ్య రూపంలోకి మార్చే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా దేశంలో జాతీయ రహదారులను విస్తరించడం కోసం యూఏఈ వద్ద నుంచి పెట్టుబడులను ఆహ్వానిస్తోంది. ఎన్

హెచ్ ఎ ఐ ఛైర్మన్ ఎస్ హెచ్ సంతోష్ కుమార్ యాదవ్, ఎన్ హెచ్ ఐ టి ఎండి సురేష్ గోయల్ నేతృత్వంలో భారత జాతీయ రహదారుల నిర్వహణ బృందం దుబాయ్ అబుదాబిలలో ఎన్ హెచ్ ఏ ఐ మౌలిక సదుపాయాల పెట్టుబడి ట్రస్ట్ ల ద్వారా విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తూ ఉన్నత స్థాయి సమావేశాలు రోడ్ షోలను నిర్వహిస్తోంది. కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, SBICAPS UAE లతో దుబాయ్ లో నిర్వహించిన రోడ్ షోలో యాదవ్ ప్రసంగిస్తూ రానున్న దశాబ్ద కాలంలో ప్రభుత్వ పెట్టుబదుల సహాయంతో భారత రహదారులను 70 వేల కిలోమీటర్ల నుంచి 1,40,000 కిలోమీటర్ల వరకు విస్తరించనున్నట్లు తెలిపారు. అబుదాబిలో జరగనున్న సమావేశాలు, దుబాయిలో వస్తున్న సానుకూల స్పందనలతో NHAI యూఏఈ పెట్టుబడిదారుల తో గల సంబంధాలు శాశ్వతం చేయాలని NHAI ఆకాంక్షిస్తోంది. ఈ వ్యూహాత్మక చర్య ద్వారా భారతదేశంలోని రహదారుల విస్తరణకు కావలసిన మూలధనం సమకూరడంతోపాటు, భారతదేశం, విదేశీ పెట్టుబడిదారుల మధ్య సంబంధాలు పెంపొందుతాయి.

**REV. HAJ-MISSION**

Makkah - "There is nothing missing," remarked a pilgrim about the accommodations arranged by the Indian Haj Mission, Consulate General of India, Jeddah. The mission has hired nearly 400 buildings to house 140,000 pilgrims arriving through the Haj Committee of India. Each building, inspected by a team led by the CEO of the Haj Committee, meets all Saudi Ministry of Haj requirements. Separate buildings are provided for women without a Mehram. The Haj Mission staff, working 24/7, ensures all accommodations are prepared before arrival and promptly addresses any issues pilgrims face.

**NHAI-INVESTMENT UAE**

The National Highways Authority of India (NHAI) has launched an initiative to monetize its infrastructure, seeking investments from the UAE to sustain and enhance India's

expanding national highway network. NHAI’s delegation, led by Chairman Sh. Santosh Kumar Yadav and NHIT MD Suresh Goyal, are conducting high-level meetings and roadshows in Dubai and Abu Dhabi to attract foreign investment via NHAI Infrastructure Investment Trusts (InVITs). At a Dubai roadshow with the Consulate General of India and SBICAPS UAE, Yadav highlighted India's highway expansion from 70,000 to 140,000 kilometers in a decade, driven by significant government investment.

NHAI aims to build lasting UAE investor relationships, with positive responses in Dubai and upcoming meetings in Abu Dhabi. This initiative represents a strategic move to secure sustainable funding for India's highway expansion, attracting significant capital and fostering a beneficial partnership for both India and investors.

**VP-UTTARKHAND VISIT**

In Uttarakhand, Vice President Jagdeep Dhankhar is arriving today for a one-day state visit. The Vice President will visit the Neem Karoli Mandir at Kainchi Dham in Nainital district. Later in afternoon, Mr. Dhankhar will also visit museum at Govind Ballabh Pant University of Agriculture and Technology at Pantnagar in Udham singh nagar district. State Chief Secretary Radha Raturi said that the administration has made tight security arrangements in view of the Vice President's visit.

**HINDI JOURNALISM DAY**

Today is Hindi Journalism Day-Hindi Patrakarita Diwas. The journey of Hindi journalism began on 30th May 1826 with the publication of the first Hindi newspaper "Udant Martand" started by Pt. Jugal Kishore Shukla. This day is dedicated to the special contribution of Hindi journalists working for the public welfare purpose imbued with truth and courage. The Hindi publication of Udant Martand was a milestone in the history of Indian journalism. It represented the beginning of a new era of journalism in India, and later influenced the society and culture of the country. The Udant Martand era was marked by a significant number of important publications and a growing number of journalists entering the field. This led to the growth of public awareness

about journalism and the importance of Hindi newspapers in providing correct information to the citizens.

**HP-MANDI PARLIAMENTARY CONSTITUENCY PROFILE**

In our series of key constituencies for Lok Sabha polls, today we bring you a report on Mandi Parliamentary Constituency in Himachal Pradesh. This constituency, considered the center of Himachal's politics, is the second-largest parliamentary constituency in the country by area. The Mandi parliamentary constituency includes 17 assembly segments from six districts of the state: Mandi, Chamba, Kullu, Shimla, Kinnaur, and Lahaul-Spiti. The total number of voters in this constituency is 13 lakh 77 thousand 173, comprising 6 lakh 85 thousand 8 hundred 31 male voters, 6 lakh 78 thousand 2 hundred 24 female voters, and 47 thousand 2 hundred 15 first-time voters in the 18 to 19 age group.

**(V/C : RITENSH KAPOOR)**

***This time, 10 candidates are contesting in the Mandi parliamentary constituency, although the main battle is expected to be between the Congress and the BJP. Interestingly, the Bharatiya Janata Party (BJP) has fielded famous film actress Kangana Ranaut, who hails from Mandi district, as its candidate. On the other hand, the Congress has chosen Vikramaditya Singh, son of the late former Chief Minister Virbhadra Singh and current MP from this constituency, Pratibha Singh. BJP candidate Kangana Ranaut is campaigning on the achievements of the Modi government over the past ten years and on Modi ki Guarantee. Meanwhile, Congress candidate Vikramaditya Singh is highlighting the work done during the one and a half years of the state government and the development initiatives undertaken by his late father, who served as the state's Chief Minister six times. Ritesh Kapoor, Akashvani News, Shimla.***

**<><>Ritesh Kapoor/Shimla/Mail/0708**

**TELANGANA-EMBLEM**

Telangana state new emblem is going to reflect Adivasi culture and will have images of Medaram Sammakka Saralamma goddesses. The decision of Chief Minister A. Revanth Reddy for this enthused Adivasi activists in the state. Sammakka (mother) and Saralamma (daughter) were considered Adivasi warriors who fought against the Kakatiya rulers' oppressive actions as also suppression of their rights. The Medaram Jatara that takes place in Mulugu district is considered the biggest Adivasi congregation and festival in the Asian continent. Mesram clan of Gonds, in Advasis, in Adilabad and surrounding areas hold Nagoba fair every year and the images of Nagoba god are going to be incorporated in the state emblem. The Nagoba Jatara, which attracts people from Odisha, Chattisgarh and other areas, has been recognised as a state festival.

**BIHAR CAMPAIGNING**

In Bihar, today is the last day of campaigning in eight parliamentary constituencies under seventh phase of Lok Sabha elections. Patna Sahib, Arrah, Pataliputra, Nalanda, Sasaram, Karakat and Buxar Lok Sabha constituencies will go to the polls on 1st of June. Several senior leaders and star campaigners of NDA and Grand Alliance will make a last-ditch effort today to woo the voters in support of their party candidates. BJP state president Samrat Choudhary will held public meetings in poll bound areas. Deputy Chief Minister Vijay Kumar Sinha will hold door to door campaign in Nalanda, Jehanabad, Pataliputra constituencies. LJP (Ramvilas) party Chief Chirag Paswan will also hold public meetings in support of NDA candidates. RJD chief Lalu Prasad will hold road show and voters outreach programme in Pataliputra constituency. RJD leader Tejashwi Prasad Yadav will take a whirlwind tour of all eight parliamentary constituencies and address public meetings.

**REV: UP CAMPAIGN LAST DAY (WITH V/C)**

Today is the last day for the campaigning for 7th and final phase of elections in Uttar Pradesh. Political parties are using all their might to woo the voters. Aakashwani

correspondent reports that Senior BJP leader and Union Minister, Rajnath Singh will campaign in Kushinagar, Robertsganj and Chandauli constituencies. BJP Leader and Chief Minister of Madhya Pradesh, Mohan Yadav will hold road shows in Kushinagar and Sonbhadra constituencies while Samajwadi Party Chief Akhilesh Yadav will campaign in Maharajganj and Ghosi constituencies today.

**(V/C : SUSHIL TIWARI)**

***The high decibel poll cacophony will fall silent as the hectic campaign for the seventh and final phase of elections on 13 loksabha seats will end this evening. Defence Minister and senior BJP leader Rajnath Singh will campaign in Kushinagar, Robertsganj and Chandauli constituencies. Chief minister of Madhya Pradesh Mohan Yadav will hold road shows in Kushinagar and Sonbhadra constituencies while Samajwadi Party Chief Akhilesh Yadav will campaign in Maharajganj and Ghosi constituencies today. SUSHIL CHANDRA TIWARI AAKASHWANI NEWS LUCKNOW***

**IMD - HEATWAVE**

India Meteorological Department (IMD) has said that the severe heatwave conditions prevailing over Northwest and Central India are likely to subside gradually from today. Talking to Akashwani News, IMD Director General, Mrityunjay Mohapatra said that Northwest India is expected to witness isolated to scattered light rainfall accompanied by thunderstorm and lightning till 2nd of June as the fresh Western Disturbances are likely to affect this region today.

**PREZ GOA STATEHOOD DAY**

President Droupadi Murmu greeted people of Goa on their Statehood Day today. In a social media post, the President said that the people of Goa are known for their progressive values and hospitality. Goa has made remarkable progress on several human development indices. May this beautiful state and its people continue to prosper and move ahead on the path of development, she added.